## ఇసుక క్వారీని మూసివేయాలని రైతుల ఆందోళన

బోధన్ రూరల్,మార్చి 29: ఇసుక క్వారీని మూసివేయాలని రైతులు ఆందోళన చేశారు. బోధన్ మండలంలోని సిద్దపూర్ గ్రామ శివారులో మంజీరా నది నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పనుల కోసం ఇసుక రవాణాకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇసుక క్వారీ వద్దకు పెద్ద సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు వస్తున్నాయంటూ రైతులు శని వారం ఆందోళన చేశారు. పంట పొలాలకు వెళ్లే దారి పూర్తిగా ట్రాక్టర్లతో ఉండ డంతో ఇబ్బందులు ఎదురువుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇసుక క్వారీని మూసివేయాలని డిమాండ్ చేస్తూ ట్రాక్టర్లను అడ్డుకొని నిరసన తెలిపారు.

## నీలకంఠేశ్వరాలయంలో చలువ పందిళ్లు

చలువ పందిళ్లను ఏర్పాటుచేస్తున్న కార్మికులు

సుభాష్‌నగర్, మార్చి 29: ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రంలోని నీల కంఠేశ్వరాల యంలో ఆలయాధి కారులు శనివారం తాగునీరు, చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో శ్రీరాం రవీం దర్‌గుప్తా మాట్లాడుతూ.. ఉగాది, మత్స్య జయంతి, శ్రీరామనవమి, హను మజ్జయంతి తదితర పండుగలకు భారీగా భక్తులు తరలి వస్తారని, వారికి ఇబ్బందులు కలగకుండా దేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

## చందూర్ వార సంతకు వేలం

చందూర్, మార్చి 29: చందూర్ తైబజార్‌కు శనివారం వేలం నిర్వహించారు. వార సంతను రూ.లక్షా96వేలకు చందూర్‌కు చెందిన రగోభ సత్యం, రోజు వారీ సంతను విజయేందర్‌రెడ్డి రూ.55వేలకు దక్కించుకున్నారాన్ని గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

## సెలవు రోజుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

ధర్పల్లి, మార్చి 29: ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకుని మూడు రోజులు వరుసగా సెలవులు వచ్చినందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకో వాలని ఎస్సై రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఊళ్లకు వెళ్లే వారు.. ఇంట్లో లైట్లు వేసి వెళ్లాలని, పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలి పారు. విలువైన వస్తువులు ఇంట్లో ఉంచొద్దని, ఒంటరిగా వెళ్లే మహిళలు విలు వైన ఆభరణాలు ధరించవద్దని పేర్కొన్నారు. ఈ విషయాలపై పల్లెల్లోని ప్రజ లను గ్రామాభివృద్ధి కమిటీలు అప్రమత్తం చేయాలని సూచించారు.

## అలరించిన రామాయణం

చందూర్‌లోని శ్రీసాయి విద్యాలయ విద్యార్థులు శనివారం రామాయణం నాటికను ప్రదర్శించారు. రామాయణంలోని ఎనిమిది కాండాలను వివరించి.. ఆహుతులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో విద్యాలయ అధినేత ఉప్పల మధు, ఏసీపీ శ్రీనివాస్, ఎంపీడీవో నీలావతి, విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు. చందూర్, మార్చి 29:

# నగరంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### కార్పొరేషన్ ఎదుట సీపీఎం ధర్నా

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

కంఠేశ్వర్, మార్చి 29: నగరంలోని పలు డివిజన్లలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బల్దియా కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. నాగారం ప్రాంతంలో నీటి ఎద్దడిని నివారించాలని, టైలర్స్, బహుజన కాలనీలో తాగునీరు, డ్రైనేజీలు, సీసీ రోడ్లను నిర్మించాలని కోరారు. నాగారం 80 క్వార్టర్స్‌లో 15ఏండ్లుగా శ్మశాన వాటికను నిర్మించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. సరైన సౌకర్యాలు లేకపోవ డంతో అంత్యక్రియలు నిర్వహించడం ఇబ్బందిగా మారిందని తెలిపారు. దొడ్డి కొము రయ్యనగర్‌లో తాగునీరు, డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. సమస్యలను పరిష్కరించాలని బల్దియా కమిషన ర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్య దర్శి రమేశ్‌బాబు, నగర కార్యవర్గ సభ్యులు కటారి రాములు, అనిత, అనసూయ, స్థానికులు రజియా, రేష్మ, సంగీత, జ్యోతి, సునీత, లలిత, విమలాబాయి, సంపత్, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీ నిర్మాణానికి స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్తున్న ఆర్డీవో రాజేంద్రకుమార్

ఇందల్వాయి(డిచ్‌పల్లి), మార్చి 29: డిచ్‌పల్లిలో డిగ్రీ కాలేజీ నిర్మాణా నికి ఆర్డీవో రాజేంద్రకుమార్ శనివారం స్థలం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిచ్‌పల్లి మండలానికి ఈ ఏడాది డిగ్రీ కాలేజీ మంజూరైందని తెలిపారు. భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు చెప్పారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. ఆయనవెంట తహసీల్దార్ రవీందర్, ఆర్ఐ సంతోష్, నాయ కులు శ్రీను, తారాచంద్‌నాయక్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## గుంతను పూడ్చేశారు

సిమెంట్‌తో పూడ్చిన గుంత

కంఠేశ్వర్, మార్చి 29 : 'తవ్వారు.. వదిలేశారు..' అనే శీర్షికన నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ మీసేవ వద్ద వాటర్ పైపులైన్ మరమ్మతుల్లో భాగంగా గుంతను తవ్విన బల్దియా అధికారులు దాన్ని నామమాత్రంగా పూడ్చి వదిలేశారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని నమస్తే దినపత్రికలో వార్త ప్రచురితమైంది. దీంతో అధికారులు ఆ గుంతను సిమెంటుతో పూడ్చివేయించారు. విషయాన్ని వెలుగులోకి తెచ్చిన 'నమస్తే'ను పలువురు అభినందించారు.

## సుంకినిలో హనుమాన్ మండల పూజ

శోభాయాత్ర నిర్వహిస్తున్న మాలధారులు

పొతంగల్, మార్చి 29: మండలంలోని సుంకిని గ్రామంలో హనుమాన్ మాలధారుల మండల పూజను శనివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా రాముడి చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. రామనామంతో గ్రామం మార్మో గింది. గ్రామంలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. దీక్షాదారులు, భక్తులకు భిక్ష ఏర్పాటుచేశారు. భీమ్ రావు పటేల్, రాందాస్ షిండే, సునీల్ పటేల్, సచిన్, లక్ష్మణ్, శివరాజ్, సాయిలు, హనుమాన్ మాలధారులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలి

ఇందల్వాయి, మార్చి 29: అర్హులైన ప్రతి రైతుకూ ప్రభుత్వం రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని నల్ల వెల్లి సొసైటీ పాలకవర్గం రైతులతో కలిసి ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇందుకు సంబంధించిన వినతిపత్రా న్ని ప్రభుత్వానికి పంపనున్నట్లు సొసైటీ చైర్మన్ నోము ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సొసైటీ మహాజన సభను చైర్మన్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధా న్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించా లని సూచించారు. సొసైటీ జమాఖర్చులను సొసైటీ సీఈవో తేజా గౌడ్ చదివి వినిపించారు. వైస్ చైర్మన్ రమేశ్, డైరెక్టర్లు, సిబ్బంది రాజన్న పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గ సభ్యులు వీరే..

రుద్రూర్ మార్చి 29: లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ నూ తన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు లయన్ శ్యామ్‌సుం దర్ పహాడే శనివారం తెలిపారు. అధ్యక్షుడిగా కేవీ మో హన్, ఉపాధ్యక్షులుగా పత్తి రాము, ఇందూర్ చంద్రశే ఖర్, కార్యదర్శిగా గుండూరు ప్రశాంత్‌గౌడ్, కోశాధికా రిగా ఇమ్రాన్, జీఎస్టీ కో-ఆర్డినేటర్‌గా లోగం నాగ రాజు, జీఎంటీ కో-ఆర్డినేటర్‌గా వడ్ల నరేశ్, జీఎల్‌టీ కో-ఆర్డినేటర్‌గా తుక్కి మహేందర్, ఎల్‌సీఐఎఫ్ కో-ఆర్డినేటర్‌గా రమేశ్, డైరెక్టర్లుగా శివ శికారి, శ్యాంసుం దర్ పహాడే, ప్రవీణ్‌కుమార్, కారంగుల రామ్‌రాజ్ వాన్కర్, ఇబ్రహీం, పుట్టి సాగర్, షేక్ తాహెర్, లింగాల శంకర్, సంతోష్ పటేల్, గాండ్ల మధు, తొట్ల కిరణ్, గంగాధర్ గెంటిల, భానుపంతులు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యు లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## 'మతోన్మాద రాజకీయాలను ఎండగడుదాం'

ఖలీల్‌వాడి, మార్చి 29: బీజేపీ, ఆర్ఎస్ఎస్ మనోన్మాత రాజకీయాలను ఎండగడుదామని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకుడు వనమా కృష్ణ పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని నగరంలోని పద్మ శాలీ భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగుర వేసిన అనంతరం మాట్లాడారు. బీజేపీ అధికారం చేపట్టిన అనంతరం ఆదివాసీలు, దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. మతోన్మాదానికి చోటు లేదని చెప్పాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉన్నదన్నారు. సమావేశంలో నాయకులు నరేందర్, రాజేశ్వర్, వెంకన్న, సుధాకర్, గంగాధర్, మల్లేశ్, రవీందర్, సాయన్న, కిషన్, మురళి, పాల్గొ న్నారు.

## మోస్రాలో పట్టపగలు చోరీ

మోస్రా (చందూర్), మార్చి 29: మోస్రా మండల కేంద్రంలో శనివారం పట్ట పగలు చోరీ జరిగింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన ఎర్రోళ్ల కళ పింఛన్ డబ్బులు తెచ్చుకోవడానికి ఇల్లుకు తాళం వేసి వెళ్లింది. తిరిగి వచ్చేసరికి ఇల్లు తాళం పగులగొట్టి ఉన్నది. దీంతో పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. తులం బంగారం, కొంత నగదు దొంగలు ఎత్తుకెళ్లారని బాధితురాలు తెలిపింది. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదుత మహేశ్ తెలిపారు.

## చోరీకి యత్నించిన వ్యక్తుల పట్టివేత

రుద్రూర్, మార్చి 29: మండలంలోని రాయకూర్ క్యాంప్ గ్రామంలో శనివారం తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీకి యత్నించి దొంగలు పట్టుబ డ్డారు. గ్రామానికి చెందిన దశరథరామయ్య కుటుంబం ఐదేండ్లుగా హైద రాబాద్‌లో ఉంటున్నది. ఇంటికి తాళం ఉండడాన్ని గమనించిన ముగ్గురు వ్యక్తులు శనివారం మధ్యాహ్నం చోరీకి యత్నించారు. ఇంటి లోపల గది తాళం పగులగొడుతున్న సమయంలో ఆ శబ్దానికి పక్కింటి వ్యక్తి గమనిం చాడు. దొంగలు అని అరవడంతో చుట్టుపక్కల వారు చేరుకొని వారిని పట్టుకున్నారు. పట్టుబడిన ముగ్గురు బోధన్ వారిగా గుర్తించారు. దశరథ రామయ్య బంధువు వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయన్న తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వినాయక్‌నగర్, మార్చి 29: అర్బన్ నియోజకవర్గంలో 130మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా శనివారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహిం చిన కార్యక్రమంలో రూ.32,36,500 విలువైన చెక్కులు అందజేశారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేత

జక్రాన్‌పల్లి, మార్చి 29: తొర్లికొండకు చెందిన షరీఫుద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ.. సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నా డు. ప్రభుత్వం రూ.4.50లక్షలు మంజూరు చేయగా అందుకు సంబంధించిన ఎల్వోసీని కాంగ్రెస్ నాయకులు శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## కంచె ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

ఇందల్వాయి, మార్చి 29: మల్లాపూర్ గ్రామ శివారులో వడ్లు ఆరబోసుకు నేందుకు ఏర్పాటు చేసిన స్థలంలో కంచెను ధ్వంసం చేసిన వారిపై చర్య లు తీసుకోవాలని కోరుతూ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పోలీసులకు శని వారం ఫిర్యాదు చేశారు. గ్రామ శివారులోని 262, 263 సర్వే నంబర్లలో వేసుకున్న కంచెను కొందరు తమ భూమి అని ధ్వంసం చేశారని ఫిర్యా దులో పేర్కొన్నారు. ఈ విషయమై కలెక్టర్‌ను కలువనున్నట్లు పేర్కొన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం సర్వే

కోటగిరి, మార్చి 29: సొంత స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గంగాధర్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని గన్నారం, లింగాపూర్, పీఎస్ఆర్ నగర్‌లో అర్హులను గుర్తించేందుకు శనివారం సర్వే చేపట్టారు.

## ఆస్తిపన్ను రూ.20 లక్షలు చెల్లించిన బోధన్ ఆఫీసర్స్ క్లబ్

సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు చెక్కును అందిస్తున్న క్లబ్ ప్రతినిధులు

బోధన్, మార్చి 29: బోధన్ పట్టణంలో ఆఫీ సర్స్ క్లబ్‌గా పేరొందిన బోధన్ క్లబ్ ..మున్సి పాలిటీకి బకాయిపడిన ఆస్తి పన్ను రూ.19, 99,252లను శనివారం చెల్లించింది. ఈ మేరకు క్లబ్ ప్రతినిధులు సబ్ కలెక్టర్ కార్యా లయానికి వెళ్లి సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారా యణకు ఈ మొత్తానికి చెక్కును అందిం చారు. ఆస్తిపన్ను బకాయిని చెల్లించి ఆద ర్శంగా నిలిచినందుకు బోధన్ క్లబ్ ప్రతినిధు లను సబ్ కలెక్టర్ అభినందించారు. క్లబ్ ఉపాధ్యక్షుడు ఉమేష్ షిండే, జాయింట్ సెక్రె టరీ రుద్ర సత్యనారాయణ, గేమ్స్ సెక్రెటరీ రాజేందర్ షెట్కార్ ఉన్నారు.

**ఆర్టీసీ డిపో కాంప్లెక్స్ పాత బకాయిల చెల్లింపు**

ఆర్మూర్‌టౌన్, మార్చి 29: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆర్టీసీ కాంప్లెక్స్ పాత బకాయిలకు సంబంధించి రూ.2 లక్షల 258 చెక్కును కమిషనర్ రాజుకు ఆర్టీసీ అధి కారులు శనివారం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ.. రూ.3 లక్షలకు పైగా ఆస్తి పన్ను బకాయి ఉన్నదని తెలిపారు. ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయిలు వడ్డీపై 90% రాయితీ ఇవ్వడంతో పాత బకాయిలు చెల్లించినట్లు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

మండల కేంద్రంలోని మసీదులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేగుల రాములు, పిట్ల సత్యం, బాలకిషన్, నీరడి భాగ్య పాల్గొన్నారు. -వేల్పూర్, మార్చి 29

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★ఉగాది ఆఫర్: ప్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి

మోర్తాడ్, మార్చి 29: కొడపాక మండలం దమ్మక్కపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షిం చాలని దళితసంక్షేమసంఘం మోర్తాడ్ మం డల అధ్యక్షుడు మల్లూరిరాజారాం డిమాండ్ చేశారు. శనివారం ఆయన మోర్తాడ్‌లో విలేక రులతో మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అడుగడుగునా అవ మాన పరుస్తున్న సంఘటనల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రాధాన్యత పనులకు నిధులు ఖర్చు చేయండి..

### డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్

మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్

నవీపేట,మార్చి 29: దవాఖానలో మొదటి ప్రాధా న్యత పనులకు నిధులను ఖర్చు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ సిబ్బం దికి సూచించారు. నవీపేట సీహెచ్‌సీలో శనివారం నిర్వహించిన దవాఖాన అభివృద్ధి సలహా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ ఏడాదికి దవాఖానకు రూ. 2.25 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. దవాఖా నలో రూ. 3.15 లక్షల వరకు మరమ్మతు పనులు చేయాల్సి ఉన్నదని దవాఖాన సూపర్‌వైజర్ కిషన్ సమావేశంలో వెల్లడించగా.. మొదటి ప్రాధాన్యం పనులకు నిధులను వెచ్చించాలని సూచించారు. వేసవి కాలం నేనపథ్యంలో మండల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. వడ దెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా ప్రజ లకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యులు కావ్య, నవ్య, ఎంపీడీవో నాగనాథ్, తహసీల్దార్ వెంకటరమణ, దవాఖాన పర్యవేక్షకులు బల్వీర్ సింగ్, హెల్త్ సూపర్ వైజర్ కిషన్, వెంకటేశ్వర్‌రావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ

ఇందల్వాయి(డిచ్‌పల్లి), మార్చి 29 : డిచ్‌పల్లి మండలంలోని కోర ట్‌పల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు శనివారం భూమిపూజ చేశారు. జీపీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృత జ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కంచెట్టి గంగాధర్, పోలసాని శ్రీనివాస్, సొసైటీ శ్రీనివాస్, రాంచందర్‌గౌడ్, షాదుల్లా, శ్రీనివాస్, జహూర్, గంగారెడ్డి, సురసాని సాయిరెడ్డి, గంగారాం, చిన్నారెడ్డి, ఊశన్న, బైరి మోహన్, దిలీప్, ప్రవీణ్, ప్రభాకర్, రాజ్ పండరి తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ సర్వేలో నలుగురికి లక్షణాలు!

ఆర్మూర్‌టౌన్, మార్చి 29: పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 13 నుంచి 31వ తేదీ వరకు లెప్రసీ సర్వే చేపట్టినట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జే రమేశ్ తెలిపారు. సర్వేలో ఇప్పటివరకూ 35,172 మందికి కుష్టు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, నలుగురిని అనుమానితులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మసీదుల వద్ద ముస్లింల నిరసన

మోర్తాడ్, మార్చి 29: వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ అంజుమన్ మదర్సా కమిటీల ఆధ్వర్యంలో మసీదుల వద్ద ముస్లింలు శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. భీమ్‌గల్, బడాభీమ్‌గల్, బాబాపూర్ గ్రామాల్లోని మసీదుల వద్ద నిరసన వ్యక్తంచేశారు. అంజుమన్ కమిటీ అధ్యక్షుడు అంజుఅలీ, మదర్సా కమిటీ అధ్యక్షుడు ఫహీమ్, తాహెర్‌హుస్సేన్, సాదత్‌అలీ, జాహిద్ హుస్సేన్, ఆఫీజ్‌సిరాజ్, మోసిన్, జమీల్, అత్తరుద్దీన్, జావీద్ తది తరులు పాల్గొన్నారు.

## సహకార రంగానికి మైలురాయి

మోర్తాడ్, మార్చి 29: త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు ఆమోదం సహకార రంగానికి మైలురాయి వంటిదని కమ్మర్‌పల్లి సొసైటీ చైర్మన్ రేగుంట దేవేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ సహకార విశ్వవిద్యాల యం సహకార రంగానికి నైపుణ్యం కలిగిన నిపుణులను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. సహకార, ఆర్థిక, గ్రామీణ క్రెడిట్, మార్కెటింగ్, పాడి, మత్స్య, పరిశ్రమలు తదితర అంశాలపై డిగ్రీలు, డిప్లొమాలు, శిక్షణ పరిశోధనలను అంది స్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని తెలిపారు.

## హార్వెస్టర్, ఆటో ఢీ: పలువురికి గాయాలు

వేల్పూర్, మార్చి 29 : మండలంలోని అమీనాపూర్ గ్రామ సమీపంలో శనివారం హార్వెస్టర్, ఆటో ఢీకొ నగా.. పలువురికి గాయాలయ్యాయి. వేల్పూర్ నుంచి ఆర్మూర్ వైపు హార్వెస్టర్ వెళ్తుండగా, అమీనా పూర్ గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టింది. దీంతో ఆటోలోని ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో, వారిని 108 అంబులెన్స్‌లో ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంజీవ్ తెలి పారు.

## 'మాదకద్రవ్యాల నియంత్రణ' పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

మోర్తాడ్, మార్చి29: మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియం త్రణ, అవగాహనకు సంబంధించిన పోస్ట ర్లను శనివారం ఆవిష్కరించారు. ఈసంద ర్భంగా ప్రిన్సిపాల్ పెద్దన్న, కళాశాల యాంటి డ్రగ్ కో-ఆర్డినేటర్ రాజయ్య మాట్లాడుతూ. మాదకద్ర వ్యాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించి, విద్యార్థులను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచే విధంగా చూస్తామన్నారు. విద్యా జ్ఞానం, నైపుణ్యాలవైపు దృష్టికేంద్రీకరిం చేలా అవగాహన కల్పిస్తామని తెలిపారు. మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో ఎన్‌రోల్ మెంట్ చేసుకున్నారు.

## 'దుర్వినియోగం డబ్బులను రికవరీ చేయాలి'

మాక్లూర్, మార్చి 29: సింగిల్ విండోలో గత చైర్మన్ హయాంలో దుర్వినియోగం చేసిన డబ్బులను రికవరీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సింగిల్ విండోలో చైర్మన్ బురోల్ల అశోక్ అధ్యక్షతన మహా జన సభ నిర్వహించారు. గత చైర్మన్ హయాంలో బొంకన్‌పల్లిలో గోదాం నిర్మాణం చేయకుండానే రూ.35లక్షలు బిల్లులు కాంట్రాక్టర్ తీసుకున్నాడని రిక వరీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. చైర్మన్ మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేస్తున్నామని, రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకోవద్దని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్, వైస్ చైర్మన్ శేఖర్, డైరెక్టర్లు, అసి స్టెంట్ రిజిస్ట్రార్ స్వప్న, రైతులు పాల్గొ న్నారు.

## విద్యుత్ షాక్‌తో అడ్డా కూలీ దుర్మరణం

వినాయక్‌నగర్, మార్చి 29: అడ్డా కూలీగా పనిచేసే వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతిచెందినట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి శనివారం తెలిపారు. నెహ్రూ పార్క్ అడ్డా నుంచి శుక్రవారం లేబర్ పనికి వెళ్లిన వ్యక్తి ఓ భవనంలో పనిచే స్తుండగా విద్యుత్ షాక్ తగిలి మరణిం చాడు. మృతుడికి సంబంధించి ఎలాంటి వివరాలు తెలియలేదని ఎస్‌హెచ్‌వో పేర్కొన్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించినట్లు తెలి పారు.

## నంబిపేట్ వాసికి డాక్టరేట్

మాక్లూర్(నందిపేట్), మార్చి 29 : మండల కేం ద్రానికి చెందిన లంక రజనీశ్ తమిళనాడు రాష్ట్రంలోని హోసూరు పట్టణంలో ఆసియా ఇం టర్నేషనల్ రీసెర్చ్ కల్చర్ యూనివర్సిటీ నుంచి భౌతికశాస్త్రంలో ఫొటో టెక్నాలజీ వోల్టాయిక్ రీసెర్చ్ డయోడ్ అనే అంశంపై డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తన కల నెర వేరినందుకు సంతోషంగా ఉన్నదని రజనీశ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**సేవల రంగంలో నగరానికి చెందిన రాముకు..**

ఖలీల్‌వాడి, మార్చి 29: జిల్లా కేంద్రానికి చెందిన పడకంటి రాముకు అమెరికా యూని వర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్ర ముఖ వ్యాపారవేత్త అయిన ఆయన 15 ఏం డ్లుగా దేశవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా జార్జియా యూనివర్సిటీ శుక్రవారం ఆగ్రా లోని ఓ హోటల్‌లో నిర్వహించిన కార్యక్ర మంలో డాక్టరేట్ పట్టాను అందజేసింది.

## సంక్షిప్తంగా..

- **వరి ధాన్యం కొనుగోలు చేస్తాం:** ఆర్మూర్‌టౌన్, మార్చి 29: మండలంలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఏవో హరికృష్ణ శనివారం తెలిపారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏఈవోలు సర్టిఫికేషన్ ఇచ్చి రైతులకు